**Eastern Power**
**Distribution Company of A.P. Ltd**
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ

Corporate Communication Wing
Seethammadhara,
Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com

పత్రికాప్రకటన

# 95 శాతం విద్యుత్ సర్వీసుల పునరుద్ధరణ

## 2 కోట్ల రూపాయిల నష్టం

## ఏపీఈపీడీసీఎల్ సీఎండీ అహ్మద్ నదీమ్

ఉత్తరాంధ్రా ఉభయ గోదావరి జిల్లాల్లోని లైలా తుపాను బీభత్సానికి దెబ్బతిన్న విద్యుత్ లైన్లను, పరికరాలను 95 శాతం పునరుద్ధరించామని ఏపీఈపీడీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అహ్మద్ నదీమ్ తెలిపారు. సంస్థ పరిధిలోని ఐదుజిల్లాల్లో జరుగుతున్న విద్యుత్ పునరుద్ధరణ పనులను ఆయన శనివారం కార్పొరేట్ కార్యాలయంలో సమీక్షించిన అనంతరం ఒక ప్రకటన విడుదలచేశారు. సంస్థ పరిధిలోని తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఎక్కువగా విద్యుత్ శాఖకు నష్టం జరిగిందని ఆయన తెలిపారు. కంపెనీ పరిధిలో రెండు కోట్ల రూపాయలు నష్టం వాటిల్లినట్లు అంచానా వేశామని ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపించనున్నామని తెలిపారు. తుపాను తీవ్రతకు దెబ్బతిన్న విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్‌లను వెంటనే మరమ్మత్తుచేసి విద్యుత్ పునరుద్ధణ చేశామని తెలిపారు. కంపెనీ పరిధిలో 95 శాతం విద్యుత్ పునరుద్ధణ జరిగిందని మిగిలిన ఐదు శాతం పనులు ఈ రాత్రికి పూర్తవుతాయని తెలిపారు.ముందు జాగ్రత్తచర్యలు తీసుకోవడంతో పెద్దగా ఆస్థినష్టం కాని ప్రాణనష్టంకాని సంభవించలేదని తెలిపారు. కంపెనీ పరిధిలోని 30 కిలో మీటర్ల మేర విద్యుత్ వైర్లు దెబ్బతినగా వాటిని తిరిగి వేయడం జరిగిందని తెలిపారు.

కంపెనీ పరిధిలోని 7 మున్సిపాలిటీలకు,54 మండల కేంద్రాలకు, 993 గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయంకలగగా రెండు గ్రామాలు మినహా మిగిలిన అన్నింటికి వెంటనే ప్రత్యేక బృందాలు విద్యుత్ పునరుద్ధరించాయి పేర్కొన్నారు. వర్షం తగ్గడంతో ఆ రెండు గ్రామాలకు విద్యుత్ సరఫరా ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. కంపెనీ పరిధిలోని 321290 సర్వీసులకు విద్యుత్ సరఫరా నిలిచిపోయినట్టు ఫిర్యాదులు రావడంతో సిబ్బంది సకాలంలో స్పందించి 318657 సర్వీసులకు విద్యుత్ పునరుద్ధరించారని ఇంకా ఈ రాత్రికి మిగిలిన 2633 సర్వీసులకు విద్యుత్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. విద్యుత్ సర్వీసులు ఎక్కువగా రాజమండ్రి సర్కిల్ పరిధిలోనే దెబ్బతిన్నాయని అయితే వాటి అన్నింటిని పునరుద్ధరించడం జరిగిందని తెలియజేశారు. ముందు జాగ్రత్తగా కంట్రోల్ రూంలు ఏర్పాటుచేసి సకాలంలో విద్యుత్ పునరుద్ధరణకు చర్యలుతీసుకున్న సిబ్బందిని ఆయన అభినందించారు. మిగిలిన ఐదు శాతం విద్యుత్ పునరుద్ధణ పనులను శనివారం రాత్రి నాటికి పూర్తిచేయాలని ఆయన సిబ్బందిని కోరారు.

Dy.General Manager-Corporate Communication,
APEPDCL,Corporate Office,Visakhapatnam.

To
All the Bureau Chiefs/Staff Reporters,
Print and Electronic Media,
Visakhapatnam/Rajahmundry/Eluru/
Vizianagaram/Sikakulam

PNo: CCW/APEPDCL/Issued on Date:22-05-10/